జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 06-5-2025 పేజీలు : 7




3

## డంపు యార్డ్‌ను తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్‌తో 9వ డివిజన్ కోతి రాంపూర్ ప్రజలు, వివిధ కాలనీవాసులు...

కరీంనగర్ పట్టణం చెత్తంతా మా ప్రాంతంలో వేసి ఇబ్బంది పెడుతున్నారు...

కరీంనగర్ అంతట పార్కులు, ఓపెన్ జిమ్ సెంటర్లు పెట్టి మా ప్రాంతాన్ని చెత్త డంపు యార్డ్ కేంద్రంగా మార్చారు



## సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ

మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క)

తెనుగువాడ నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు 3 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు

శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే-05:

సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క ధర్మారం మండలం తెనుగువాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రొడ్డు వరకు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.

మిగతా 6లో...



# కుక్కల బెడద తీరేదెన్నడో?

- పెరుగుతున్న దాడులు
- చర్యలు శూన్యం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

రామగిరి, మే 05, (ప్రజాజ్యోతి) :
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో వీధి కుక్కల బెడద భరించరానిదిగా మారింది. సెంటినరీ కాలనీ, రత్నాపుర్, పన్నూరు, బేగంపేట, నాగేపల్లి తదితర గ్రామాల్లో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతూ చిన్నా పెద్దా అని తేడా లేకుండా దాడులు చేస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రజలు రోడ్లపై ప్రయాణించాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా వేసవి కాల సెలవుల్లో చిన్నారులు బయట ఆడుకోవాలని ఉత్సాహపడుతున్నా, తల్లిదండ్రులు కుక్కల బెడదతో వారిని ఇంటి బయటికి పంపడాన్ని వెనకడుతున్నారు. గత రెండు వారాల కాలంలో మండలంలోని పలు గ్రామాల్లో చిన్నారులు, వృద్ధులు కుక్కల దాడులకు గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ఘటనలు నమోదయ్యాయి. రత్నాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి మీద వీధి కుక్క దాడిచేయడంతో తీవ్రంగా గాయాల పాలయ్యాడు. అదే సమయంలో, బేగంపేట గ్రామంలో ఓ చిన్నారిపై దాడికి యత్నించగా స్థానికులు రక్షించారు.

మిగతా 5లో...




## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కంపించిన భూమి

భయాందోళనలో ప్రజలు...

భూకంప తీవ్రత 3.9గా

నమోదైనట్లు సమాచారం...

**కరీంనగర్ బ్యూరో, మే 05, (ప్రజాజ్యోతి)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాను భూకంపం వణికించింది. జగిత్యాల, సిరిసిల్ల, వేములవాడతో పాటు రుద్రంగిలో సోమవారం సాయంత్రం 6 గంటల 47 నిమిషాలకు భూమి కనిపించింది. సుమారు ఐదు సెకండ్ల పాటు భూమి కంపించడంతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూమి కనిపించడంతో ఇంట్లోని వస్తువులు చిన్నపాటి కుదుపులకు గురయ్యాయి. స్వల్ప భూకంపం కారణంగానే భూమి కనిపించినట్లుగా స్పష్టమవుతుంది. అయితే ఈ భూకంపం తీవ్రత జిల్లా వ్యాప్తంగా ఉన్నట్లుగా సమాచారం. అయితే రిక్టర్ స్కేల్ పై భూకంప తీవ్రత 3.9గా నమోదైనట్లు సమాచారం... అధికారికంగా ప్రకటించలేదు.

# నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా
# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సంస్థల నిర్వహణ**

**నిర్ణయిత సమయంలో యువ వికాసం అర్హుల ఎంపిక**

**చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం**

**మే 10 వరకు ఇందిరమ్మ ఇండ్ల తుది లబ్ధిదారుల జాబితా ఎంపిక**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 05:**
ప్రభుత్వ జారీచేసిన నిబంధనలో ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు వెలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాధా బైనామా దరఖాస్తులు, పార్ - బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ %ూ% ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ, బ్యాంకు బ్యాంకు లింకేజీ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులను, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ల నుంచి యూనిట్లు పోందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర పట్టణ ప్రాంతాలలో అధికంగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేస్తామని, రాష్ట్రం నుంచి జిల్లాకు యువ వికాసం నిధుల కేటాయింపు జరగగానే మండలాల వారీగా కేటాయింపులు చేసి అర్హుల తుది జాబితా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తయారు చేస్తామని అన్నారు గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపెల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం కొనుగోలు లో ఉన్న సమస్యలను పరిష్కరించామని, ఇప్పటివరకు ఐదువేల మెట్రిక్ టన్నుల సన్న రకం దానం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లాలో ఎటువంటి డిఫాల్ట్ లేని 105 రైస్ మిల్లులకు ముందుగా ధాన్యం కేటాయింపులు చేశామని , రైస్ మిల్లర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూస్తున్నామని అన్నారు. గత వాన కాలంలో ఒకేరోజు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుతం రెగ్యులర్ గా 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని, యాసంగి పంటలో ఉత్పత్తి బాగా వచ్చినందున కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం వస్తుందని, నాణ్యత ప్రమాణాలు ఉన్న చివరి గింజ వరకు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా బీహార్ నుంచి రప్పించామని అన్నారు. అకాల వర్షాలు కురిస్తే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 700 ఇండ్లు గ్రౌండ్ చేసామని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న 150 ఇండ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ప్రకారం నిధులు విడుదల అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మే 10, 2025 వరకు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చోప్పున ( పైలెట్ ప్రాజెక్టులో మంజూరు చేసిన మినహాయించి) లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసి అందించిన లబ్ధిదారుల జాబితాను అధికారులు మరోసారి వెరిఫై చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ కమిటీ అందించిన జాబితాలో ఎక్కడైనా అనర్హులు ఉంటే వారిని తొలగించి వారి స్థానంలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల ధ్రువీకరణ తర్వాత జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో మంజూరు పత్రాలు పంపిణీ చేసి గ్రౌండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎక్కడైనా అనర్హులకు కేటాయించినట్లు తెలిస్తే వెంటనే వాటిని రద్దు చేసే అధికారం జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం కేటాయించిందని, ఎక్కడైనా ఎవరైనా అనర్హులకు ఇండ్లు మంజూరు అయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీరు కేటాయిస్తుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు సందేహాలకు కలెక్టర్ సమాధానం అందించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 10 లోపు ఈ.డి.సి సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలి

**డి.ఐ.సి జనరల్ మేనేజర్ ఏ. కీర్తి కాంత్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 5:**
మే 10 లోపు ఈ.డి.సి సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని డి.ఐ.సి జనరల్ మేనేజర్ ఏ. కీర్తి కాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి సెంటర్లు చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధి కి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని, గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం %షషష.అఱఎంఎవ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 231 లో గల జనరల్ మేనేజర్, డి.ఐ.సి కార్యాలయాన్ని సందర్శించాలని ఏ. కీర్తి కాంత్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 05:**



రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఎలిగేడు మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న భూ భారతీ రెవెన్యూ సదస్సు, బుర్హాన్ మియాపేట గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు. భూ సమస్యలు ఉన్నవారు తమ దరఖాస్తులను రెవెన్యూ సదస్సులలో అందించాలని, భూ భారతి చట్టం ప్రకారం ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఐకేపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధూళికట్ట ఐ.కె.పి, పి.ఎ.సి.ఎస్, బుర్హాన్ మియాపేట గ్రామంలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐ.కె.పి ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెరిగిందని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ధాన్యం నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తామని అన్నారు.అనంతరం ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు త్వరగా గ్రౌండ్ చేసుకొని పనులు ప్రారంభించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల నిధులు విడుదల చేస్తుందని కలెక్టర్ తెలిపారు.దూళికట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి ఆర్డీవో సురేష్, తహసిల్దార్ బషీరుద్దీన్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ.రవికుమార్, ఎం.పి.డి.ఓ భాస్కర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు 348

**ప్రజావాణి దరఖాస్తులు**

**త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, మే 05, (ప్రజాజ్యోతి)



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వినతులు అందాయి. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 348 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మే 20 లోపు డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే -5: మే 20 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2025-2026 విద్యా సంవత్సరానికి గానూ పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాధ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనా ఫైడ్ స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారం నకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం లోని బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 20వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# డంపు యార్డ్‌ను తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టండి

**జిల్లా కలెక్టర్ తో 9వ డివిజన్ కోతి రాంపూర్ ప్రజలు, వివిధ కాలనీవాసులు...**

**కరీంనగర్ పట్టణం చెత్తంతా మా ప్రాంతంలో వేసి ఇబ్బంది పెడుతున్నారు...**

**కరీంనగర్ అంతట పార్కులు, ఓపెన్ జిమ్ సెంటర్లు పెట్టి మా ప్రాంతాన్ని చెత్త డంపు యార్డ్ కేంద్రంగా మార్చారు...**

కరీంనగర్ బ్యూరో, మే 05, (ప్రజాజ్యోతి) కరీంనగర్లోని డంపు యార్డు ను తొలగించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ తొమ్మిదో డివిజన్ కోతి రాంపూర్ ప్రజలు సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 9వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ ప్రజలు, స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ కి డంపు యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కరీంనగర్ పట్టణంలోని మొత్తం చెత్తను ఇక్కడికి పంపిస్తూ ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ కు కేంద్ర బిందువుగా మార్చారని తెలిపారు. పట్టణంలోని అనేక డివిజన్లో జిమ్, వాకింగ్ ట్రాక్స్ , ఆహ్లాదకరమైన పార్క్ లు ఏర్పాటు చేస్తే ఇక్కడి 9వ డివిజన్ ప్రాంతాన్ని మాత్రం పట్టణంలోని చెత్త కేంద్రంగా, డంపింగ్ యార్డ్ గా మార్చారని పేర్కొన్నారు. పట్టణంలోని అనేక ప్రాంతాల ప్రజలు ఆహ్లాదకరమైన జీవనాన్ని కొనసాగిస్తే, తామంతా అనునిత్యం ఇబ్బంది పడుతూ, అనారోగ్యాల బారిన పడే పరిస్థితులు వచ్చాయన్నారు. డంపు యార్డ్ వల్ల రాంపూర్ ప్రజల జీవన పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపారు. దట్టమైన పొగలు, చెత్తాచెదారం , వ్యర్థాలు, కుళ్ళిపోయిన పదార్థాల దుర్వాసనలతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు జీవించలేని పరిస్థితులు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. 9వ డివిజన్




ప్రజలను పట్టిపీడిస్తున్న డంపు యాడు సమస్య పరిష్కారాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా అధికారులు , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సత్వరం చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక ప్రజల ప్రాణాలకు ముప్పుగా తయారై గుట్టలు గుట్టలుగా పేరుక పోయిన చెత్త ను తొలగించి, కోతి రాంపూర్ నుండి డంపింగ్ యార్డ్ ను తక్షణం తొలగించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే సమస్య పరిష్కారం కోసం డంప్ యార్డ్ బాధితుల సంఘం, కరీంనగర్ జేఏసీ పేరిట ఇకపై పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# మౌలిక సదుపాయాల గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ బ్యూరో, మే 05, (ప్రజాజ్యోతి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి గ్రౌండింగ్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని శాఖల హెచ్.ఓ.డిలు, ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రహరీ, టాయిలెట్స్, కిచెన్ షెడ్ వంటి మౌలిక అవసరాల నిర్మాణానికి పనులు మంజూరు చేశామని తెలిపారు. ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు ఇప్పటికీ గ్రౌండింగ్ వర్క్ పూర్తి కాలేదని అన్నారు. సంబంధిత శాఖల హెచ్ ఓ డి లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవతో ఎంపీడీవో, ఆర్డీవోల సమన్వయంతో ఈ నెల 31లోగా గ్రౌండింగ్ వర్క్ పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాస యోజన దరఖాస్తుల విచారణ ప్రక్రియ ముగిసిన వెంటనే దరఖాస్తుదారుల వివరాలు బ్యాంకులకు పంపించాలని సూచించారు. అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి విచారణ అధికారులు పకడ్బందీగా విచారించాలని అన్నారు. అనర్హులకు మంజూరైనట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ నుండి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు, గ్రామపంచాయతీ భవనాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని తెలిపారు. స్థల కేటాయింపు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా వ్యవస్థ పై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ఇదివరకే గుర్తించామని, ఆ భవనాల్లోకి అంగన్వాడీ కేంద్రాలను, ఆరోగ్య ఉప కేంద్రాలను తరలించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 5: ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన భోగి రాజు రహదారి కింద సర్వే నెంబర్ 36/3 లోని 30 గుంటల భూమి కోల్పోయానని తనకు 14 గుంటల డబ్బులు మాత్రమే వచ్చాయని మిగిలిన 16 గుంటల డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.



పెద్దపల్లి పట్టణం 16వ వార్డుకు చెందిన కనకయ్య సర్వే నెంబర్ 1459 లో అర గుంట భూమి 1998 లో కొనుగోలు చేశానని, తనకు ఆ భూమిని సాధా బైనామా చేసి తన పాస్ పుస్తకంలో చేర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 20న సమ్మె

## సంస్థ చైర్మన్‌కు నోటీస్ అందజేసిన కార్మిక సంఘాలు




**గోదావరిఖని , మే 5 (ప్రజా జ్యోతి)**
సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కొన్ని కార్మిక సంఘాలు సమ్మె తలపెట్టాయి.ఈ మేరకు హెచ్ ఎం ఎస్,ఐఎఫ్ఎస్సి,టిఎస్ యుఎస్,ఏఐటియు,టిఎన్టియుసి,ఎస్ జి కే ఎస్ తదితర కార్మిక సంఘాల నాయకులు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాక్ ల అమ్మకానికి పూనుకుందని,కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా కొన్ని కార్మిక సంఘాలు వ్యవహరించటం అన్యాయమన్నారు.లాభాలతో నడుస్తున్న సింగరేణిలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని,సింగరేణిలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల ను పెంచాలని,అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలని,కార్మిక వర్గం మనుగడకు ముప్పు తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని తదితర 17 డిమాండ్లతో 20న సింగరేణి కార్మిక సంఘాలు సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.అనంతరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సెంట్రల్ డి.శ్రీనివాసులు వినతి పత్రం అందజేసిన వారిలోసమ్మె నోటీసు ఇచ్చిన వారిలో హెచ్ ఎం ఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహమ్మద్,జి ఎల్ బి కే ఎస్,ఐ ఎఫ్ టి యూ జనరల్ సెక్రెటరీజె.సీతారా మయ్య,తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కామెర గట్టయ్య,ఏ ఐఎఫ్టియూ అధ్యక్షులు జి.రాములు,టిఎంటియూ జనరల్ సెక్రెటరీ మణిరాంసింగ్, ఎస్‌జికెఎస్ అధ్యక్షులు మహేందర్, టిఎన్టియుసి అధ్యక్షులు బోసు,కార్మిక సంఘాల నాయకులు ఏడుకొండలు,కృష్ణ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# త్వరలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా

**- హాజరు కానున్న 100 కంపెనీల ప్రతినిధులు**

**- యువతీయువత సద్వినియోగం చేసుకోవాలి - సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్**



**గోదావరిఖని , మే 5 (ప్రజాజ్యోతి)**
సింగరేణిలో త్వరలో మెగా జాబ్ మేళా నిర్వహించన్నట్లు సింగరేణి అర్జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు.సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో జాబ్ మేళా పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి సిఅండ్ ఎమ్ డి సూచనలతో త్వరలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు భాగంగా తలపెట్టిన జాబ్ మేళాకు సంబంధించిన పనుల పురోగతికి చేపట్టాల్సిన ప్రణాళికల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.జాబ్ మేళాకు హైదరాబాదుకు చెందిన 80 నుండి100 ప్రైవేటు కంపెనీలు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.కంపెనీలలో పని చేసేందుకు ఆసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ ఆవకాశాలు కల్పిస్తామని,ఇందుకోసం త్వరలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు.జాబ్ మేళా నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు,ఏర్పాట్లను పకడ్బందింగా నిర్వహించాలని,ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని జియం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆసక్తి గల నిరుద్యోగ యువతి,యువకులు పదవ తరగతి నుండి పిజి,సాంకేతిక విద్య,ఇతర పై చదువులు చదివిన వారు 2పాస్ పోర్ట్ సైజ్ పొటోలు,సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో అర్జీ1 జివిటిసి లో ధరఖాస్తులను స్వయంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఇతర వివరాలకు సెల్ నెం.9491144252 నెంబరు లో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో యస్.ఓ.టు జీఎం గోపాల్ సింగ్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు ఆంజనేయులు,ఆంజనేయ ప్రసాద్,వర ప్రసాద్,లక్ష్మి రాజం,ధనలక్ష్మి బాయి,రాజేష్ కుమార్,అశోక్ రావు,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# వసంత్ నేత్రదానం -ఇద్దరు అంధులకు చూపు




**రామగిరి, మే 05 (ప్రజాజ్యోతి) :**
ఆత్మహత్య చేసుకున్న యువకుడి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపును కలిగించింది. సెంటినరీ కాలనీకి చెందిన వసంత్ కుమార్ ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తీవ్ర విషాదంలో ఉన్న తల్లిదండ్రులు రవిశంకర్, జయలక్ష్మి సదాశయ ఫౌండేషన్ అవగాహనతో వసంత్ నేత్రాలను దానం చేశారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. విషాదంలోనూ మానవత్వం చాటిన కుటుంబాన్ని ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. వసంత్ నేత్రాలు ఇద్దరు అంధులకు చూపుకు దోహదపడుతున్నాయి

# రైతును రాజును చేయడమే లక్ష్యంగా అన్నదాతకు శాస్త్రవేత్తలతో అవగాహన

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 5**



రైతును రాజును చేయడమే లక్ష్యంగా వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సు లు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల లోని హొూసన్న పల్లె గ్రామంలో గల ఆంజనేయ ఆలయంలో సోమవారం రోజున రైతుల ముంగట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం బృందం చే పెద్దపల్లి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాల వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలతో కలిసి రైతు లకు పలు రకాల పంటలపై సోమవారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఏవో నాగార్జున మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సైంటిస్ట్ సిద్ధి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య మాజీ సర్పంచులు ఈగ సత్యనారాయణ రెడ్డి మాదాసి సతీష్ వివిధ గ్రామాల రైతులు సైంటిస్టులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికునికి పదివేల రూపాయలు అందజేసిన ఎంపీడీవో దివ్యదర్శనరావు

**సుల్తానాబాద్, మే 5 (ప్రజా జ్యోతి):**



సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామపంచా యతీలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న, నిరుపేద కుటుంబానికి చెందిన కల్లేపల్లి శంకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఎంపీడీవో దివ్యదర్శనరావు శంకర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అంత్యక్రియల కోసం అందజేసే పదివేల రూపాయలను మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కుల దూషణలతో దాడి

**- ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించిన బాధితురాలు**

**రామగిరి, మే 05 (ప్రజాజ్యోతి) :**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 8వ ఇంక్లైన్ కాలనీలో కుల దూషణలతోపాటు దాడికి గురైనట్లు ఆరోపిస్తూ బాధితురాలు పర్లపల్లి సరోజ సోమవారం హైదరాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రాణహాని ఉందని, తక్షణమే న్యాయం చేయాలని కోరారు. సరోజ వెల్లడించిన వివరాల ప్రకారం, గత ఏప్రిల్ 5న 8 ఇంక్లైన్‌లోని సత్య సాయిబాబా దేవాలయంలో తనతో పాటు ఉన్న చిప్పకుర్తి ఉషపై పొలంపల్లి నరేష్, మహేష్, మల్లేష్ మరియు ఎడ్ల వేణుగోపాల్ అనే వ్యక్తులు మాదిగ కులం పేరుతో బూతులు తిట్టి, దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఘటనకు ప్రత్యక్ష సాక్ష్యాలుండీ, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రోజు మమ్మల్ని వేధిస్తున్న వారితో మాకు ప్రాణభయం ఉంది. పోలీసులు మౌనంగా ఉండటం వల్లే వాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారనీ వాపోయారు. ఈ ఫిర్యాదులో పర్లపల్లి సరోజతో పాటు చిప్పకుర్తి ఉష, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్ తదితరులు ఉన్నారు. పూర్తి విచారణ చేసి నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, బాధితులకు రక్షణ కల్పించాలని వారు అధికారులను కోరారు.

# రోడ్డెక్కిన రైతన్నలు

**లారీలు రాక ధాన్యం తరలింపులో జాప్యం**

**గొల్లపల్లి,గోవిందరావుపేట గ్రామాల్లో రోడ్డుపై బైఠాయించి రైతుల ధర్నా**



**కోనరావుపేట:మే. 5. (ప్రజాజ్యోతి)**
ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నామని రైతులు రోడ్డెక్కారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి, గోవిందరావుపేట తండా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తరలింపులో జాప్యం చేస్తున్నారని రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. వట్టిమల్ల గొల్లపల్లిలో రైతులు ధాన్యం బస్తాలను రోడ్డుపై వేసి ఆందోళన చేపట్టారు. లారీలు రాక ధాన్యం తరలించడంలో జాప్యం చేస్తున్నారని అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. కలెక్టర్ వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రతిరోజు లారీలను పంపించి వెంట వెంటనే ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. అయితే కొనుగోలు కేంద్రాలకు లారీలను తరలించాల్సిన కాంట్రాక్టర్ వారికి సంబంధించిన లారీలలో మాత్రమే ధాన్యాన్ని తరలించాలని వేరే వాహనాలను అనుమతించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు చెప్పడంతో ఇతర వాహనాలు రాక ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే మూలుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు.

## జగిత్యాల జిల్లాలో భూకంపం...

### రిక్టర్ స్కేల్ పై 3.9 తీవ్రత నమోదు...

**జగిత్యాల, మే05,ప్రజాజ్యోతి**
జగిత్యాల లలో సోమవారం రోజున సాయంత్రం 6 గంటల 47 నిమిషాలకు భూమి కనిపించింది. సుమారు ఐదు సెకండ్ల పాటు భూమి కంపించడంతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు భయాందోళన చెందారు. భూమి కనిపించడంతో ఇంట్లోని వస్తువులు చిన్నపాటి కుదుపులకు గురయ్యాయి. స్వల్ప భూకంపం కారణంగానే భూమి కనిపించినట్లుగా స్పష్టమవుతుంది ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కంపించిన భూమి జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ లలో భూకంపం 5 సెకండ్ల పాటు కంపించిన భూమి నాలుగు నెలల్లో ఇది రెండో సారి..

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

**ధర్మపురి,మే 5, (ప్రజాజ్యోతి)**



ధర్మపురి నియోజకవర్గంలో సోమవారం రోజున నిర్వహించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి సీతక్క ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎంపీ వంశీ ఎమ్మెల్యే విజయరమణ రావు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదట ధర్మపురి మండలం రాయపట్నం,ఎండపెల్లి మండలం రాజరంపల్లి వద్ద మంత్రి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ధర్మారం మండలం మల్లన్న గుట్ట వద్ద ఏర్పాటు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనీ సిఆర్ఆర్ గ్రాంట్ కింద మంజూరు అయినా 3.20 లక్షల నిధులతో ధర్మారం తెనుగువాడ నుండి ఎండపెల్లి ఎక్స్ రోడ్ వరకు నిర్మించనున్న బి.టీ రోడ్డు నిర్మాణానికి, పోచమ్మ ఓర్రె,ఖిలవనపర్తి 1.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిడి వర్క్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.

# కుక్కల బెడద తీరేదెన్నడో?

**- పెరుగుతున్న దాడులు - చర్యలు శూన్యం - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**



**రామగిరి, మే 05, (ప్రజాజ్యోతి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో వీధి కుక్కల బెడద భరించరానిదిగా మారింది. సెంటినరీ కాలనీ, రత్నాపుర్, పన్నూరు, బేగంపేట, నాగేపల్లి తదితర గ్రామాల్లో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతూ చిన్నా పెద్దా అని తేడా లేకుండా దాడులు చేస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రజలు రోడ్లపై ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా వేసవి కాల సెలవుల్లో చిన్నారులు బయట ఆడుకోవాలని ఉత్సాహపడుతున్నా, తల్లిదండ్రులు కుక్కల బెడదతో వారిని ఇంటి బయటికి పంపడాన్ని వెనకడుతున్నారు.

**పెరుగుతున్న దాడులు -అధికారుల నిర్లక్ష్యం :**
గత రెండు వారాల కాలంలో మండలంలోని పలు గ్రామాల్లో చిన్నారులు, వృద్ధులు కుక్కల దాడులకు గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ఘటనలు నమోదయ్యాయి. రత్నాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి మీద వీధి కుక్క దాడిచేయడంతో తీవ్రంగా గాయాల పాలయ్యాడు. అదే సమయంలో, బేగంపేట గ్రామంలో ఓ చిన్నారిపై దాడికి యత్నించగా స్థానికులు రక్షించారు. ఇక, పన్నూర్ గ్రామంలో ఒక కుటుంబానికి చెందిన 30 కోళ్ల ను పెంపకానికి పెట్టిగా, వీధి కుక్కలు వాటిని వేటడి చంపేసాయి. దీంతో ఆ కోళ్ల పెంపకందారుడు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్నారు. . ఈ తరహా ఘటనలు పదే పదే జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

**చర్యలు ఎక్కడ? :**
గతంలో మున్సిపాలిటీలు లేదా గ్రామ పంచాయతీలు కుక్కలను బంధించి ఇతర ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకునేవి. అయితే ఇప్పుడు అటువంటి కార్యక్రమాలు ఎక్కడా కనిపించడం లేదు. జనన నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ, పశు సంవర్ధక శాఖ, పంచాయతీ అధికారులు పరస్పర సమన్వయం లేక నియంత్రణ చర్యలు చేపట్టడం లేదు.కుక్కల బెడదపై అధికారులను పలుమార్లు వినతులు చేసినా ఫలితం కనిపించడం లేదనీ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న ఈ సమస్యపై తక్షణమే స్పందించి శునక నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కుక్కల దాడుల భయంతో చిన్నారులను బయటకు పంపలేకపోతున్న తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఆరోగ్యశాఖ, పంచాయతీ, పశు సంవర్ధకశాఖల సమన్వయంతో చర్యలు తీసుకుని, కుక్కల బెడదను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్మిక వర్గ ఆశాజ్యోతి కార్ల్ మార్క్స్

**రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**




**ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి), మే 5 :**
ప్రపంచ కార్మిక వర్గపు ఆశాజ్యోతి కార్ల్ మార్క్స్ అని రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ లు పేర్కొన్నారు. సోమవారం రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ల్ మార్క్స్ 208వ జయంతి కార్యక్రమంలో వారు పాల్గొని కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని దోపిడీ నుంచి విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ రూపొందించారని తెలిపారు. పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం, పేదరికం రోజురోజుకు తీవ్రమవుతున్నాయని, ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడీ చేసే వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని కార్ల్ మార్క్స్ ఉద్ధృతం చేశారని అన్నారు. సమాజంలో అందరికీ తిండి, ఇల్లు, బట్ట లాంటి కనీస సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, దానికి అనుగుణంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారన్నారు. సమాజంలో రోజురోజుకు పేదల సంఖ్య పెరుగుతోందని, అదే స్థాయిలో కార్పొరేట్ల సంపద కూడా తీవ్రంగా పెరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ధనిక, పేదల మధ్య అంతరాలు తగ్గించేందుకు మార్క్సిజం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. శ్రామిక వర్గం కులం, మతం ప్రాతిపదికన కాకుండా శ్రమ ఆధారంగా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. మార్క్స్ జీవితంలో అనేక త్యాగాలు మనకు స్ఫూర్తిదాయకమని, ఆ త్యాగాల స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మార్క్స్, ఎంగిల్స్ కార్మిక వర్గం కోసం తమ యావదాస్తిని త్యాగం చేయడంతో పాటు కుటుంబంలో అనేక రకాల ఇబ్బందుల్ని ఎదుర్కొని ముందుకు సాగారని అన్నారు. అలాంటి త్యాగ స్ఫూర్తితో దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాసరాజయ్య, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, దుర్గం వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

**జగిత్యాల,మే 5, (ప్రజాజ్యోతి)**
సోమవారం రోజున జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ పోలీస్ వారు గత కొద్ది రోజుల క్రితం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా డ్రంక్ %డ% డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తి వరి కొప్పుల పరశురాం నివాసం: అయోధ్య గ్రామం రాయికల్ మండలానికి చెందిన వ్యక్తి ని సోమవారం రోజు పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ వేణుగోపాల్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ ఏ. రాజేశ్వరరావు కోర్టులో ప్రవేశపెట్టగా స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జగిత్యాల యొక్క మెజిస్ట్రేట్ కరుణాకర్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

# సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క)**

**తెనుగువాడ నుంచి ఎండపల్లి క్రాస్ రొడ్డు వరకు 3 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే-05:** సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క ధర్మారం మండలం తెనుగువాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రొడ్డు వరకు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం మరవడం లేదని, అదే సమయంలో అభివృద్ధి విస్మరించడం లేదని, ఇదే పంథా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ , మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్టమొదటిసారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగలను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కుల గణన ప్రకటించడం సంతోషకరమని అన్నారు. 30 సంవత్సరాలు పెండింగ్లో ఉన్న వర్గీకరణ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. పేదలకు లబ్ధి చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మార్కెట్లో సన్న బియ్యం కిలో 50 నుంచి 60 రూపాయలు ఉందని, ప్రజా ప్రభుత్వం పేదలకు ఉన్నత వర్గాలు తినే సన్నబియ్యాన్ని పూర్తి ఉచితంగా రేషన్ ద్వారా మనిషికి 6 కిలోలు పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు సన్న వడ్లకు బోనస్,20 వేల కోట్ల రుణ మాఫీ, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన నిరుద్యోగ యువత ను గత పాలకులు విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. పి. ఆర్.చక్రవర్తి పి.ఆర్.ఈ.ఈ.గిరీష్ బాబు , తహసిల్దార్ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ పి.ఆర్.రాజశేఖర్, అనుదీప్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నీరందించిన ఘనత కేసీఆర్

**మల్కపేట రిజర్వాయర్ కేసీఆర్ హయంలోనే పూర్తి**

**మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య**

**మల్కపేట రిజర్వాయర్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



**కోనరావుపేట:మే. 5(ప్రజాజ్యోతి)** రాజన్నసిరిసిల్ల జిల్లాలో రైతులకు సాగునీరందించిన ఘనత మాజీ సీఎం కేసీఆరేనని మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ అన్నారు. స్థానిక రైతులతో పాటు బీఆర్ఎస్ నాయకులతో కలిసి మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ వద్ద పారుతున్న సాగునీటిలో తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు జలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజ్-9 పూర్తయిందన్నారు. గత ప్రభుత్వంలోనే రిజర్వాయర్లోకి రెండు మోటార్ల ద్వారా ట్రయల్ రన్ పూర్తి చేసి 1 టీఎంసీకి పైగా నీటినింపామని గుర్తు చేశారు. అప్పటికే కుడి కాలువ పనులు పూర్తి కావడంతో పాటు కాలువలో కొద్దిమేర పనులు నిలిచాయన్నారు. కాలువలో ఉన్న చెత్తను తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వమే పనులు చేసిందని చెప్పుకోవడం విడ్డురమన్నారు. రైతులకు సాగునీందరందించడవే లక్ష్యంగా కేసీఆర్ కృషి చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు రిజర్వాయర్ను మేమే నిర్మించామని గొప్పలు చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయ్ పోతుంటాయ్ కానీ మంచి చేసిన పనులను గుర్తించే సామర్థ్యం ఉండాలన్నారు. ప్రజలకు కల్లబొల్లి మాటాలు చెప్పి అన్ని మా హయంలోనే చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాలువలో పోతున్న మల్కపేట రైతులకు కనీసం నష్టపరిహారం అందించకుండా, వారితో చర్చలు జరుపకుండా పోలీసు బలగాలను మోహరించి వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైన రైతులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మల్కపేట రిజర్వాయర్ కుడికాలువలో పారుకున్న నీటిని చూసి రైతులు కేసీఆర్ను గుర్తు చేసుకుంటున్నారని, ప్రజల మనుస్సులో నుండి ఎవరు తొలగించరని పేర్కొన్నారు. ఇక్కడ సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపెల్లి సత్యనారాయణ రావు,గ్రామశాఖ అధ్యక్షుడు ఉత్తమ్ శ్రీనివాస్,నాయకులు సిద్దంశెట్టి శ్రీనివాస్,గుప్తా మహేందర్,శంకర్,రైతులు, బీర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# దేశభక్తి పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి

**జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు**

**చొప్పదండి, మే 5(ప్రజాజ్యోతి):** చొప్పదండిలోని సిద్ధార్థ హై స్కూల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రామడుగు, కొత్తపల్లి ఖండల ప్రారంభిక్ శిక్షా వర్గ విజయవంతంగా ముగిసింది. ఈ వర్గలో స్వయంసేవకులకు దేశభక్తి, క్రమశిక్షణ, బౌద్ధిక్ శారీరక్ అంశాలపై శిక్షణనిచ్చారు.వర్గ ముగింపు సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు పట్టణ ప్రముఖులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ దేశభక్తి, సామాజిక సమరసత, కుటుంబ విలువలు, సాంస్కృతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు.సంఘ్ కార్యక్రమాల ప్రాముఖ్యతను, దేశభక్తి, శీలవంతమైన వ్యక్తిత్వ నిర్మాణంలో శిక్షా వర్గ ల పాత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్,జిల్లా ప్రచార ప్రముఖ్ గీకురు శ్రీనివాస్, వర్గ కార్యవాహ దీకొండ అన్వేష్, రామడుగు ఖండ కార్యవాహ డబుల్కార్ ప్రవీణ్,చేపూరి సత్యనారాయణ, ఓరుగంటి విష్ణువర్ధన్,గుండేటి శివశంకర్ , జగన్నాథం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

**రామగిరి, మే 05 (ప్రజా జ్యోతి) :**



ఆన్లైన్ బెట్టింగ్ మత్తు మరో కుటుంబాన్ని ఊహించని విషాదంలోకి నెట్టింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలో వేముల వసంత్ కుమార్ (27) అనే యువకుడు ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వసంత్ కుమార్ ఓసీపీ-2 పరిధిలోని సీ-5 కంపెనీలో వోల్వో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఆన్లైన్ బెట్టింగ్‌కు బానిసయ్యాడు. మొదట్లో కొంత లాభం వచ్చినా, ఆ తర్వాత భారీగా నష్టపోయాడు. గతేడాది డిసెంబరులో ఈ విషయం తండ్రి రవిశంకర్‌కు తెలిసి, వసంత్‌ను మరెప్పుడూ ఇలాంటి బెట్టింగులు చేయొద్దని మందలించి రూ.4 లక్షల అప్పు తీర్చాడు. అయితే వసంత్ మళ్లీ బెట్టింగ్‌కు అలవాటు పడి తాజాగా మరోసారి నష్టపోయాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల పైపు సాయంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు బంధువులను ఇంటికి వెళ్లి వచ్చేసరికి ఈ దృశ్యం చూసి షాక్‌కి గురయ్యారు. వెంటనే వసంత్‌ను సమీప డిస్పెన్సరీకి తీసుకెళ్లినా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

# తహాశీల్దార్ కు వినతిపత్రం అందించిన క్రిస్టియన్ అసోసియేషన్

**కొడిమ్యాల,మే 05,(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు కమ్యూనిటీ హాల్,సమాధుల స్థలం కొరకు భూమిని కేటాయించాలని కోరుతూ సోమవారం ఎమ్మార్వో రమేష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జీవన్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో దాదాపుగా 100 సంవత్సరాల పైగా క్రైస్తవ్యం కొనసాగుతుందని అట్టడుగు వర్గాల ప్రజలు మిషన్ బడులకు వెళ్లి విద్య నేర్చుకొని ప్రయోజకులయ్యారని ఇప్పటికి మండలంలోని అన్ని గ్రామాల నుండి మూడు వేల మందికి పైగా క్రైస్తవ్యంలో కొనసాగుతున్నారని తెలిపారు.కమ్యూనిటీ హాల్,సమాధి స్థలాల కొరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి కూడా తీసుకెళ్తామని పేర్కొన్నారు. క్రిస్టియన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల అబ్రహం,కోశాధికారి బొడ్డెల్లి స్టీఫెన్,గౌరవ సలహాదారులు పర్లపెల్లి ఏలియా,మేరుగు శ్యాంపాల్,రత్నం, ఎలీషా,అహరోను,జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వాసికి ఉస్మానియా విశ్వవిద్యాలయ డాక్టరేట్

**కోరుట్ల మే 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల పట్టణానికి చెందిన కోల రమేశ్ ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాల యం పరిశోధన పట్టాను అందుకున్నాడు. ఓయూ విద్యా విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ పారిపల్లి పర్యవేక్షణలో "సెల్ఫ్, ఎస్టీమ్ అండ్ కోపింగ్ స్ట్రాటజీస్ ఆఫ్ స్టూడెంట్స్ ప్రిపేరింగ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ స్టడీ' అనే పరిశోధన గ్రంథాన్ని యూనివర్సిటీకీ సమర్పించగా, దీనిని పరిశీలించిన పరీక్షల విభాగం అధికారులు డాక్టరేట్ డిగ్రీని ప్రకటించారు. కోల రమెశ్ ప్రతిష్టాత్మకమైన యూజిసి జెఆర్ఎఫ్ నెట్ సాధించి తన పరిశోధనను కొనసాగించాడు. అనేక జాతీయ, అంతర్జాతీయ సెమినార్ లలో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించాడు. ఇతని పరిశోధన పత్రాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం అయ్యాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్డీ పట్టా అందుకున్న కోల రమేశ్ ను అతని తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీలు ధర్మపురి అరవింద్, బండి సంజయ్, పట్టణ ప్రముఖులు అభినందించారు.

## బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చిలువేరి రాజశేఖర్ కు సన్మానం

**కోరుట్ల మే 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కుమ్మరి శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా గెలుపొందిన న్యాయ వాది చిలువేరి రాజశేఖర్ ను సోమవారం ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా సంఘ ఆధ్యక్షులు మారుపాక రాజభూమయ్య మాట్లడుతూ చిలువేరి రాజశేఖర్ భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. చిలువేరి రాజశేఖర్ మాట్లడుతూ సంఘానికి మరిన్ని న్యాయ సేవలు అందిస్తానని, తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఆధ్యక్షులు మారుపాక రాజభూమయ్య, ఉపాధ్యక్షుడు దుంపేట రవి, ప్రధాన కార్యదర్శి కేలేటి రాజరాం, కోశాధికారి చిలువేరి గంగారాం ఇతర కార్యవర సభ్యులు మారుపాక గుగారాం, భోగడమిది రాములు. కొత్తపెల్లి సుధాకర్, మామిడిపెల్లి మహేష్. ఎదులాపురం జలపతి, గుగ్గిల్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల,మే 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కథలాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10 వ తరగతి చదివిన 1999-2000 సంవత్సరనికి చెందిన విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత మండల కేంద్రంలో నీ ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలన్నిటిని గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యార్థులు దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు భూమా చారి, అఖిల్ అహ్మద్, శ్రీనివాస్, అంజయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణానికి చెందిన ఎం డి రఫీ, రేష్మ ఫారజీన్,2 వార్డ్ కౌన్సిలర్ కు ఘనంగా సన్మానించారు. కోరుట్ల ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎం డి రఫీ ను ఘనంగా సన్మానం

# మాజీ మావోయిస్టు పసుల వసంతను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల మే 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మావోయిస్టు పసుల వసంతను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సోమవారం పరామర్శించారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పసుల రాంరెడ్డి వసంత దంపతులు 40 సంవత్సరాల క్రితం మావోయిస్టు పార్టీ కార్యకలాపాలకు ఆకర్షితులై ఉద్యమంలో చేరారు. పసుల రాంరెడ్డి 1975 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరగా, పార్టీ కార్యకలాపాలు బయటకు రావడంతో పోలీసులు విషయం తెలుసుకుని అతని అరెస్టు చేసి జైలుకు తరలించారు. బెయిల్ పై బయటికి వచ్చిన రాంరెడ్డి రెండు సంవత్సరాలు కుటుంబ సభ్యులతో గడిపి అనంతరం మళ్లీ నిర్బంధం ఎక్కువ కావడంతో 1978 లో మళ్లీ తిరిగి పార్టీలో చేరారు. పోలీసులు తరచూ వచ్చి రాంరెడ్డి భార్య వసంతను భర్త ఆచూకీ కోసం తెలుపమని చాలా సార్లు కోరగా, నిరాకరించిన ఆమె కూడా 1985 లో మావోయిస్టు పార్టీలో చేరారు. 2000 సంవత్సరంలో వసంత భర్త రామ్ రెడ్డి సిరిసిల్ల ఏరియాలో జరిగిన పోలీస్ ఎదురు కాల్పుల్లో మరణించారు. తెలంగాణలో రోజురోజుకు నిర్బంధం ఎక్కువ కావడంతో పార్టీ కార్యకలాపాలు పక్క రాష్ట్రాలకు వ్యాపించాయి. కేంద్ర కమిటీ సూచన మేరకు మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ ఏరియాలో ఏరియా కమాండర్ గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో అక్కడి ప్రభుత్వం మావోయిస్టులు లొంగిపోవాలని లొంగిపోయిన వారికి ఎలాంటి ప్రాణహాని తలుపెట్టమని చెప్పడంతో పసుల వసంత ఇటీవల అక్కడి ఎస్పీ ముందు లొంగిపోయారు. ఆమెపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిది లక్షల రివార్డును కూడా ప్రకటించింది. ఆమెకు ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా అందాల్సిన రివార్డు అందలేకపోయింది. సోమవారం వసంతను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి ఆమెకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఎనిమిది లక్షల రివార్డును అందేలా కృషి చేస్తామన్నారు ఆమెకు త్వరలోనే గుర్తింపు కార్డు తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందజేసేలా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు సుమారు 40 సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపి ఇటీవల లొంగిపోయి, ఇంటికి తిరిగి వచ్చిన ఆమెను చూసి కాలనీవాసులు కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. అసలు ఆమె ఉందో లేదో తెలియని కుటుంబ సభ్యులకు ఆమె లొంగిపోయిన విషయాన్ని తెలవగానే వారి ఆనందానికి అవధులు లేవన్నారు. అనంతరం ఆమెకు ఉండడానికి కూడా చోటు లేదు ఉన్న ఇల్లు కూడా వర్షాలకు ధ్వంసం అయింది ప్రభుత్వం ద్వారా ఆమెకు రావలసిన రివార్డును గృహ నిర్మాణాన్ని కూడా చేపట్టే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఆమెను జువ్వాడి నర్సింగరావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నాయకులు అన్నం అనిల్, జిందం లక్ష్మీనారాయణ, ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, పసుల కృష్ణ ప్రసాద్, చిట్యాల లక్ష్మీనారాయణ, జెట్టి లక్ష్మణ్, నరేష్, రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, పసుల వసంత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ జిల్లా సంఘటన సంరచన కార్యశాల సమావేశం

**కోరుట్ల మే 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలో బీజేపీ జిల్లా సంఘటన సంరచన కార్యశాల కార్యక్రమం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల పట్టణంలో సంఘటన సంరచన కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు విక్రం రెడ్డి, జగిత్యాల జిల్లా ప్రభారీ కేవిఎల్ఎన్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మండలంలో, పట్టణాలలో మండల కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గెలుపుకై ప్రతి మండల అధ్యక్షుడు బలమైన మండల కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ ఏలేటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధిలు వడ్డేపల్లి శ్రీనివాసన్, కన్నం అంజయ్య, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, సుధవేణి మహేష్ గౌడ్, చెట్లపల్లి సాగర్, తునికి భాస్కర్, వివిధ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.